సోమవారం, తెలంగాణ
16 మార్చి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## జాతీయ సేవారత్న అవార్డును అందుకున్న, క్రిష్ణ మోహన్ ముదిరాజ్



**చేవెళ్ళ మర్చి 15( నినాదం):** సేవా రత్న జాతీయ అవార్డును తిరుపతి వేదికలో క్రిష్ణ మోహన్ ముదిరాజ్ అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 18 వ జాతీయ కాన్ఫరెన్స్ తిరుపతిలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకున్నారు. చిన్న వయసులోనే సామాజిక సేవలు చేస్తున్న కారణంగా క్రిష్ణ మోహన్ కు జాతీయ అవార్డును అందించినట్లు అయన తెలిపారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



**పాలేరు, మార్చి 15( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో ఇటీవల కుక్కర్ పేలడంతో మద్దెల కొరి వీరయ్య కు శరీర భాగాలు. కాలి గాయాలు అయినవి ఈ విషయం స్థానికుల ద్వారా తెలియడంతో అపర మేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి బాధితుడి ఇంటికి వెళ్లి అతడిని పరామర్శించి వారికి 25 కేజీల బియ్యం మరియు 4 కేజీల కూరగాయలు,పండ్లు పంపిణీ చేశారు. ఇప్పటివరకు 3 వేదికల మీద కూరగాయలు పంపిణీ చేసినట్టు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ సహాయం చేయడం వల్ల మనిషి యొక్క మహత్తు పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మాజీ ఎంపీపీ రచ్చ నరసింహారావు, చెన్నారం 3వ వార్డు మెంబర్ మరియు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తోళ్ళ వీరస్వామి, అభిమానుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం,సామాజిక సేవా జాతీయ అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, రాష్ట్ర సమన్వయకర్త కట్టెకోలే వెంకటేశ్వర్లు, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, లాలు, భవాని, మద్దెల జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జాలిలో చిక్కుకున్న నాగుపామును కాపాడిన పిట్టల రమేష్





**నల్లబెల్లి, మార్చి 15 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండాయిలు పల్లి గ్రామంలో ఇంటి పక్కన ఉన్న జాలిలో చిక్కుకున్న నాగుపామును ఓయువకుడు సాహసంగా కాపాడిన ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎద్దు ఐలయ్య తన ఇంటి పక్కనే ఉన్న జాలిలో పెద్ద నాగుపాము చిక్కుకుని ఉండటాన్ని ఉదయం లేవగానే గమనించాడు. అనూహ్యంగా పామును చూసి భయభ్రాంతులకు గురైన ఐలయ్య వెంటనే గ్రామానికి చెందిన పిట్టల రమేష్ కి ఫోన్ చేసి సంఘటన వివరించి త్వరగా రావాలని కోరాడు. సమాచారం అందుకున్న రమేష్ అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించాడు. జాలిలో చిక్కుకున్న పాము నోటిలో జాలి పండ్ల మధ్యలో భాగం ఇరుక్కుపోయి ఉండటంతో అది బయటపడలేక తీవ్రంగా అలమటిస్తున్నట్లు,గుర్తించాడు. ఎంతో జాగ్రత్తగా పామును పట్టుకుని, పాముకు ఎలాంటి హాని కలగకుండా నోటిలో చిక్కుకున్న జాలి భాగాన్ని కత్తిరించి విడిపించాడు. పామును ఒక సంచిలో భద్రంగా బంధించి గ్రామంలో జనసంచారం లేని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి వదిలిపెట్టాడు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. పామును సురక్షితంగా రక్షించిన రమేష్ నీ గ్రామస్థులు అభినందించారు. అడవి జంతువులు, పాములు గ్రామాల్లోకి వచ్చినప్పుడు భయపడకుండా నిపుణులకు సమాచారం ఇవ్వాలని గ్రామ పెద్దలు సూచించారు.

## విద్యా కుసుమం రేణుకకు వీల్ చైర్ సౌకర్యం కల్పించాలి



**పాలేరు, మార్చి 15( నినాదం):** బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి,కూసుమంచి మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యా కుసుమం రేణుక తన అంగవైకల్యం జన్మించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం ముందు ఓడిపోయింది. జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారి పదవ తరగతి పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు చేసినప్పటికీ కూసుమంచి మండల కేంద్రంలో కొందరి అధికారుల పనితీరు, వైఫల్యాలు విస్మయం కలిగిస్తుంది. విద్య కుసుమం రేణుక తన తల్లి సహాయంతో,అంగవైకల్యం ను మనోధైర్యం తో గుండె నిబ్బరంతో గెలిచినప్పటికీ,అధికారుల నిర్లక్ష్యం,అలసత్వం ముందు ఓడిన విద్యా కుసుమం రేణుకకు వీల్ చైర్ సౌకర్యం కల్పించి, రెండో అంతస్తు లో పరీక్ష రాయుటకు పైకి తీసుకు వెళ్ళుటకూ, దిగేవిధంగా సహాయకులను ఏర్పాటు చేయాలి అని అన్నారు.

# రంగాపురంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి



**నల్లబెల్లి,మార్చి 15 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన పెద్దొజు రమ రమణాచారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేరుతోందని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే గృహప్రవేశాలు నిర్వహించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు భద్రమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, వీఎఫ్‌జీ నల్లబెల్లి అధ్యక్షుడు పోలుదాసరి శ్రీనివాస్, శనిగరం మాజీ సర్పంచ్ డేగల కృష్ణ, వార్డు సభ్యులు కుసుంబ విశ్వతేజ, మండల సుజాతతో పాటు గ్రామ నాయకులు ముత్తిరెడ్డి, యాదవ రెడ్డి, బండారి రాజమౌళి, గోగులోతు రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు.

## పంచాయతీల అభివృద్ధిలో సిబ్బంది కీలకపాత్ర..

- ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో సిబ్బందికి ఘన సన్మానం..!



**పాలేరు, మార్చి 15( నినాదం):** పంచాయతీల అభివృద్ధి లో సిబ్బంది పాత్ర కీలకమని రాజేశ్వరపురం సర్పంచ్ దండా రంగయ్య పేర్కొన్నారు. మండలం లోని రాజేశ్వరపురం లో ప్రజాపాలన.ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం సిబ్బంది ని ఘనంగా సన్మానించారు. శానిటేషన్ కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పంచాయతీలో ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారంటే సిబ్బంది యొక్క కృషి అన్నారు. తెల్లవారు జామునుంచి.రాత్రి వరకు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. సిబ్బంది ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా ఉండేందుకు సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి. నరేష్, ఉప సర్పంచ్ రాసాల నవీన్, వార్డు సభ్యులు చలవాది రామారావు, దండా నరసింహారావు, యలమద్ది లెనిన్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగం వ్యతిరేక ప్రభుత్వం..


- రైతు భరోసా చెల్లించాలని సంతకాల సేకరణ..!



**పాలేరు, మార్చి 15( నినాదం):** రాష్ట్రంలో రైతాంగం వ్యతిరేక ప్రభుత్వం పాలన సాగిస్తుందని బీజేపీ నేలకొండపల్లి మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం సంతకాల సేకరణ కార్యక్రమం ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే రైతు భరోసా అందించాలని కోరారు. రైతాంగం సమస్యల ను పరిష్కరించే వరకు పార్టీ,ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన లు చేపడతామని పేర్కొన్నారు. అందులో భాగంగానే రైతుల సంతకాల సేకరణ ఉద్యమం ను చేపట్టినట్లు, తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం కు తగిన -గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా పంటల పదకం ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, తంగేళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, సురేష్, కందరభోయిన గోపి పాల్గొన్నారు.

## దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుండి జీడిమెట్ల ఇండస్ట్రియల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి

- ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన జెకే శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని రహదారులన్నీ పాడైపోయి ప్రమాదకరంగా మారాయని వెంటనే రోడ్లు మరమ్మతులు చేపట్టాలని మల్కాజ్గిరి ఎంపీ పీటల రాజేందర్ ను జెకె శేఖర్ యాదవ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఆదివారం జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీ ఈటెల రాజేందర్ ను వారి నివాసంలో కలిసి, దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుండి జీడిమెట్ల పారిశ్రామిక వాడకు వెళ్లే రహదారులన్నీ, ఇండస్ట్రియల్ మెయిన్ రోడ్డు వరకు గుంతల మయంగా మారి ప్రమాదాలకు దారితీస్తున్నాయని వినిత్వంలో పేర్కొన్నారు. గత సంవత్సరం నుండి రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న కారణంగా రోడ్డుపై వాహనాలతో పాటు, పాదచారులు సహితం నడవలేని విధంగా పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. వెంటనే జోనల్ కమిషనర్‌కు ప్రమాదకరంగా మారిన రోడ్ల విషయాలను వివరించి పాడైపోయిన రోడ్ల స్థానంలో నూతనంగా రోడ్లు వేయించడం అవసరమైన చోట రోడ్డు పనులకు సాంక్షన్ చేయించాలని, అలాగే ఈ రోడ్డుకు లింకుగా ప్రశాంత్ నగర్‌కు వెళ్లే ఇండస్ట్రియల్ రోడ్డులో ఉన్న లింక్ రోడ్లన్నీ కూడా వేయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ ప్రాంతంలోని కంపెనీల నుండి లక్షలాది రూపాయలు హౌస్ టాక్స్, జీఎస్టీ ప్రభుత్వానికి చెల్లిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్, శ్రీహరి, నాగరాజు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల సాకారం



**వికారాబాద్, మార్చి 15(నినాదం ):** ప్రతి కుటుంబానికి స్వంత ఇల్లు ఉండాలన్నది కల దానిని సాకారం చేసుకోవడం ఆర్థిక పరమైన అంశం కావడంతో కొందరికి కల కలగానే మిగులుతుందని సీనియర్ నాయకుడు మానస ప్రకాశ్ అన్నారు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం ఎల్లకొండలో ఆదివారం శిరీష ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వంత ఇంటి కలను సాకారం చేయడంతో పేదలకు గూడు లభిస్తోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య నిష్పక్ష పతంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇంటి మంజూరీ కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఆయన చొరవతో వందలాది ఇల్లు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ కమిటీ సభ్యులు పర్మయ్య, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి అందరినీ చల్లంగా చూడమ్మా..

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 - గాజుల రామారం డివిజన్ చింతల్ చెరువు కట్టపై గల కోటగుట్ట పెద్దమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయతో ప్రజలంతా సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గం ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంజయ్య గౌడ్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, సభ్యులు అశోక్, యాదయ్య, చిత్తారీ, నగేష్, కిష్టయ్య, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, దూలప్ప, బోయిని మహేష్, సాయి బాబా, కృష్ణా గౌడ్, నవీన్, శివా నాయక్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేస్తా..

### గౌండ్ల కృష్ణ గౌడ్



**చేవెళ్ల మర్చి 15(నినాదం):** పార్టీ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలతో కలిసి జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని గౌండ్ల కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డుకు చెందిన సీనియర్ నాయకుడు గౌండ్ల కృష్ణ గౌడ్‌ను భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించారు. పార్టీకి ఆయన ఎన్నో సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. గతంలో బీజేపీ చేవెళ్ల మండల ఉపాధ్యక్షుడిగా, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శిగా పనిచేసి కార్యకర్తలతో సమన్వయం సాధిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ నిర్ణయంపై స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. కృష్ణ గౌడ్ నాయకత్వంలో జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపిన కృష్ణ గౌడ్, ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు, జిల్లా అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, కంజర్ల ప్రకాశ్‌తో పాటు సహకరించిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు. పారదర్శకతతో పార్టీ కార్యక్రమాలను విస్తరించి గ్రామ స్థాయి నుంచి బలమైన నిర్మాణం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తల సహకారంతో, ప్రజల ఆశీస్సులతో జిల్లాలో బీజేపీ మరింత బలపడేలా నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-కన్వీనర్‌గా పసుమర్తి శ్రీనివాస్



**పాలేరు, మార్చి 15( నినాదం):** ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-కన్వీనర్ గా నేలకొండపల్లి కి చెందిన పసుమర్తి శ్రీనివాస్ ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వెలుగుమట్ల బాధితుల కోసం కోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా, మండల,గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. తన పై నమ్మకంతో జిల్లా కో-కన్వీనర్ గా నియమించినందుకు కేంద్ర, రాష్ట్ర, జిల్లా కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించిన వెంకటలక్ష్మి..



**పాలేరు, మార్చి 15( నినాదం):** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన సామాజిక కార్యకర్త గండికోట వెంకటలక్ష్మి తెలుగు బుక్ రికార్డులో చోటు దక్కించుకుంది. సనాతన ధర్మ ప్రచారం, ఆధ్యాత్మిక బోధన మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో విశేష కృషి చేశారు. శ్రీ బాలా పరివారం ఆధ్వర్యంలో సౌందర్యలహారి లలితా హస్రనామం విష్ణు సహస్రనామం, లక్ష్మి సహస్రనామం, తిరుప్పావై వంటి గ్రంధాల బోధన ను ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా విస్తుతంగా నిర్వహించారు. దేవాలయంలో నిత్యపారాయణ కార్యక్రమాలు నిర్వహించటం అలాగే మహిళా సాధికారత మరియు పేద విద్యార్థుల విద్య కు ప్రోత్సాహం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు వారి విశిష్ట ఆధ్యాత్మిక సేవలను పురస్కరించుకుని తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ఆధ్యాత్మిక -విభాగంలో అధికారికంగా నమోదు చేసినట్లు తెలిపారు. గుర్తింపు పత్రం. షీల్డ్ ను తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి మధుసూదన్రాజు అందించారు. ఈ సందర్భంగా ఆమె ను మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు పలువురు అభినందించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం 16 మార్చి 2026

## ఇసుక అక్రమ రవాణాపై పోలీసుల కఠిన చర్య



**అశ్వాపురం, మార్చి 15 (నినాదం):** అశ్వాపురం మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున చింతిర్యాల ప్రాంతంలో గోదావరి నది నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం కొమరం నరసింహరావు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇసుకను లోడ్ చేయడానికి ఉప యోగించిన రామచంద్రపురం గ్రామానికి చెందిన మిట్టకంటి మహేష్ రెడ్డి యొక్క ఫ్రంట్ లోడర్ ట్రాక్టర్‌ను కూడా సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిపై మరియు ట్రాక్టర్ యజమానిపై కూడా ( పి డి పి పి) యాక్ట్ క్రింద కేసు నమోదు చేసినట్లు అశ్వాపురం సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వకం లేదా రవాణా చేస్తే వారి వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వైకల్యం సంకల్పానికి కాదు..!



**పాలేరు మార్చి 15( నినాదం):** శరీరానికి వైకల్యం ఉండొచ్చు కానీ.. సంకల్పానికి కాదని నిరూపించింది ఆ పదిహే రేళ్ల బాలిక. అడుగు తీసి అడుగు వేయలేని నిస్సహాయ స్థితి. కనీసం కేజీ బరువును కూడా మోయలేని బలహీనత. కానీ అక్షర యుద్ధంలో మాత్రం తలవంచలేదు. కూసుమంచి పరీక్షా కేంద్రంలో కొండూరి రేణుక అనే దివ్యాంగ విద్యార్థిని ప్రదర్శించిన ధైర్యం, నేడు వేలాది మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. తన పరీక్షను రాయడానికి ప్రభుత్వం కల్పించిన 'సహాయకుడి' సాయాన్ని,సున్నితంగా తిరస్కరించి, నా భవిష్యత్తును నేనే రాసుకుంటా అని పెన్ను పట్టిన ఆమె సంకల్పం ముందు అంగవైకల్యం ఓడిపోయింది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేశవాపురానికి చెందిన కొండూరి జానయ్య, శారదల కుమార్తె రేణుక పుట్టుకతోనే దివ్యాంగు రాలు. నడవలేని స్థితిలో ఉన్న తన బిడ్డను తల్లి శారద చంకన ఎత్తుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రానికి తీసుకువ చ్చారు. అధికారుల సహకారాన్ని నిరాకరించి, పట్టుదలతో తనే సొంతంగా పరీక్ష రాస్తుంటే అక్కడున్న ప్రతి ఒక్కరి కళ్లు చెమ్మగిల్లాయి.

## సఫాయి కార్మికులకు శాలువాతో సన్మానం

### -సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరన్న కృష్ణారెడ్డి




**చేగుంట: మార్చి 15 (నినాదం):** మాసాయిపేట నూతనంగా ఏర్పడ్డ మండలంలో పలు గ్రామపంచాయతీలో సపాయి కార్మికులను వారిని గుర్తించి గ్రామ పంచాయతీ పాలకవర్గం సన్మానం చేశారు వివరాల్లోకెళ్తే మాసాయిపేట గ్రామ సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి తో పాటు ఉప సర్పంచ్ పసుల వెంకటేశం ఆధ్వర్యంలో సన్మానం చేసి బట్టలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు అనంతరం చెట్లా తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హోలీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగిందని అన్నారు అదేవిధంగా నాసంపల్లి గ్రామ సర్పంచ్ మంతూరి ఆంజనేయులు పాలకవర్గం సభ్యులు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. వివిధ పలు గ్రామాల లో సపాయి కార్మికులు చేసే పనులను బట్టి 99 ప్రజా పాలన భాగంగా వారి సేవలను గుర్తించి శాలువాలతో సన్మానం చేసినట్లు తెలిపారు మాసాయిపేట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వీరన్న గారి కృష్ణారెడ్డి తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రామంలోని గల్లీలలో సపాయి కార్మికులు చేస్తున్న సేవలను ఎంతో గ్రామానికి మొదట పునాది అని అన్నారు ఇంకా మంచి పేరు తెచ్చుకొని కొన్ని గ్రామాలలో సపై కార్మికులు పర్మినెంట్ చేయాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని అలాగే జీతాలు సమయానికి వచ్చే విధంగా చూస్తామని మాసాయిపేట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వీరన్న గారి కృష్ణారెడ్డి తెలిపారు

## అమృత్ సానిటేషన్ డ్రైనేజీ పనులు పరిశీలన



**చెన్నూర్ మార్చి 15(నినాదం) :** చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా– జిల్లా డిప్యూటీ కలెక్టర్ చంద్రయ్య పర్యటించారు అమృత్ వాటర్ ట్యాంక్, సానిటేషన్, డ్రైనేజీ పనులు అధికారులతో మరియు స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ తో సహా చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ చెన్నూరు మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్, వైస్ చైర్మన్ నాయకపు వినయ్ కుమార్,వార్డు కౌన్సిల్ సభ్యులు, అధికారులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..



**కోదాడ,మార్చి 15(నినాదం);** ఖానాపురం గ్రామానికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ కంటు లాజర్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సేవలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగన్, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎంపీ నామ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, మార్చి 15(నినాదం ):** ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రఘునాథపాలెం మండలం కె.వి బంజర లో జరిగిన వేడుకల్లో మాజీ జెడ్పిటిసి వీడు నాయక్ పాల్గొని కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజులు బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా కూర్చునే విధంగా కార్యకర్తల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా రవి, నరసింహారావు, భూక్య హుస్సేన్, సాయికుమార్, అజ్మీర హరి, నరసయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబీర్ చెరువు పరిశుభ్రత, అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించాలి





**కుత్బుల్లాపూర్, మార్చి 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ సర్కి ల్ తుర్కచెరువు, పాపయ్య కుంట, పత్తికుంట, మేడి కుంట, పెద్ద చెరువు, నిజాంపేట్‌హైదర్ నగర్ మధ్యలో విస్తరించి ఉన్న అతిపెద్ద అంబీర్ చెరువు వద్ద మురికి నీరు కలవ కుండా చర్యలు తీసుకోవా లని స్థానికత కలిసి ఆకుల సతీష్ ప్లే కార్డ్స్ జీత పట్టుకొని నిరసన తెలిపారు. చెరువులో వ్యాపించిన గుర్రపు డెక్క తొలగించాలని, ఎస్టీపీ ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెరువుల సమగ్ర అభివృద్ధి కోసం తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ప్రగతి నగర్ అంబీర్ చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద నిజాంపేట్ సర్కిల్ పౌరులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, 2016కు ముందు ప్రగతి నగర్ పాలకులు ఇంటికి రూ.500 వసూలు చేసినప్పటికీ చెరువుల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలో ఉన్నప్పటికీ, 2016లో అంబీర్ చెరువు వద్దకు వచ్చి అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మూడు సార్లు గెలిచినా చెరువుల అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి చూపలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అంబీర్ చెరువు అభివృద్ధికి రూ.150 కోట్లు, అలాగే నిజాంపేట్ తుర్కచెరువు, పాపయ్య కుంట, బాచుపల్లి పత్తికుంట, మేడికుంట, పెద్ద చెరువు అభివృద్ధికి మరో రూ.150 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి ఉండదని హెచ్చరించారు. చెరువుల అభివృద్ధి చేయకుండా గుర్రపు డెక్క, మురికి నీరు, దోమల సమస్యలకు కారణమైన బీఆర్ఎస్ పార్టీకి ఇప్పటికే ఓట్లు అడిగే నైతిక హక్కు కోల్పోయిందని ప్రజలు గమనించాలని కోరారు. చెరువుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రతి నెలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, ప్రసాద్, అరుణ్, మురళి, ఈశ్వర్ రెడ్డి, మాధవరావు, చందు, హనుమయ్య, అంకం సతీష్, ఎల్ల స్వామి, కృష్ణ, శ్రీధర్, పాండు, రంగనాయకులు, శ్రీనివాస్, ప్రవీణ్, కళ్యాణ్, వెంకటేష్, రాజశేఖర్, అరుణ్. తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఈద్ కా తోఫా పంపిణీ

### హర్షం వ్యక్తం చేసిన ముస్లిం మైనార్టీస్



**చేవేళ్ళ మర్చి 15(నినాదం ):-** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం 'ముస్లిం మైనార్టీలకు ఈద్ కా తోఫా, పేద ముస్లిం లకు దుస్తులు పంపిణీ చేవెళ్ల మున్సిపాలిటీ లోని ఇబ్రహీంపల్లి 11వ వార్డులో పేద ముస్లింలకు మసీదు కమిటీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మహమ్మద్ చాన్ పాషా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రపంచవ్యాప్తంగా ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఈ నెలలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలు చేయడం ద్వారా మనసును పవిత్రం చేసుకునే గొప్ప అవకాశం కలుగుతుందని తెలిపారు. రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, దాతృత్వం మానవత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. దాదాపు నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ, అల్లాపై అపారమైన భక్తితో ముస్లిం సోదరులు ఆధ్యాత్మిక చింతనలో గడపడం ఎంతో గొప్ప విషయం అని మహమ్మద్ చాన్ పాషా అన్నారు. ఉపవాసం అనేది కేవలం ఆహారం మానేయడం మాత్రమే కాకుండా, మనసులోని చెడు ఆలోచనలను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి ప్రేరణనిచ్చే పవిత్రమైన ఆచారం అని కొనియాడారు. సమాజంలో పరస్పర గౌరవం, ప్రేమాభిమానాలు పెంపొందించుకోవడానికి రంజాన్ మాసం ఎంతో ఉపకరిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ యొక్క కార్యక్రమంలో మసీద్ కమిటీ సదర్ మహమ్మద్ యునూస్, మసీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ దతర్, మహమ్మద్ కలీం, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎంఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్



**కీసర, మార్చి 15, (నినాదం):** కీసరసర్కిల్, రాంపల్లి దయారా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోసిఎంఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ నిర్వహించారు. దీనిలో భాగంగా మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవ (గోల్డెన్ జూబ్లీ ) సందర్భంగా రాంపల్లి దాయరా లోని కింగ్ క్రికెట్ స్టేడియంలో కీసర బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సీఎంఆర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ తిలకించి గెలిచిన టీం వప్పుగూడ ఎం కె 11 టీంకు 1లక్ష రూపాయలు ట్రోపి, రన్నర్ గా కీసర రుద్ర టీంకి 50వేలు ట్రోఫీలు అందించి క్రీడాకారులకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## వాయిలసింగారంలో ఉచిత కంటి శిబిరం



**కోదాడ,మార్చి 15 (నినాదం):** అనంతగిరి మండలం వాయిలసింగారం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ (కోదాడ), లయన్స్ కంటి ఆసుపత్రి (సూర్యాపేట) ఆధ్వర్యంలో ఉచిత కంటి సర్జరీ మెగా శిబిరం ఆదివారం నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ గద్దె రామారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు గద్దె రఘు , గ్రామ పంచాయితీ సహకారంతో శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని గద్దె రఘు ప్రారంభించగా, సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొత్తం 170 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 30 మందిని శస్త్రచికిత్స కోసం సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. కార్యక్రమంలో చారుగుండ్ల ప్రవీణ్ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు, వంగవీటి రంగారావు, కాళంగి వెంకటేశ్వర్లు, దోగుపర్తి శ్రీనివాసరావు, బుర్రా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు గద్దె శివరామకృష్ణ, కొల్లా సుబ్బారావు, చుండూరు మురళి, దాములూరి మురళి, గుండ్లపల్లి వెంకన్న, బుర్రా నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనృసింహస్వామి శాంతి కళ్యాణం



**వలిగొండ, మార్చి 15 (నినాదం):** మండలంలోని ముద్దాపురం గ్రామంలో శ్రీ ధర్మపురి లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారికి నూతన ఉత్సవ మూర్థులకు శాంతి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం 16 వ పండుగ వేద పండితులు డింగిరి శేషాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సామ సరస్వతీ రామిరెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల గణన పకడ్బందీగా నిర్వహించాలి






**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మార్చి 15(నినాదం):** జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులు, అదనపు చార్జ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. 2026లో జరగనున్న జనగణనలో మొదటి విడతగా ఇండ్ల గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి ఇండ్ల జాబితా రూపొందిస్తారని చెప్పారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని అధ్యయనం చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులను నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్ రావు, జెడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ వర్కర్లకి నిత్యవసర సరుకులు పంపిణీ



**సుల్తానాబాద్, మార్చి 15(నినాదం):** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భా గంగా ఆదివారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మ ల్టీపర్పస్ వర్కర్లకి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్రమంలో పెద్దపల్లి ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి , సర్పంచ్ వీరగోని రమేష్, ఉ ప సర్పంచ్ బోగిరి నవీన్, వార్డు సభ్యులు సభ్య రాలు గ్రామ ప్రజలు నాయకులు పంచాయతీ కా ర్యదర్శి కొండ శ్రీధర్, కరోబార్ వెంకటేష్, గ్రామ పం చాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గుల శివ మృతికి అసోసియేషన్ సంతాపం



**వనపర్తి ప్రతినిధి, మార్చి 15 (నినాదం):** వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట డబుల్ బెడ్రూం కాలనీకి చెందిన ముగ్గుల శివమృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న డబుల్ బెడ్ రూమ్ కాలనీ వెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల శివ పార్తివదేహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్రూం కాలనీ వెల్ఫేర్అసోసియేషన్ అధ్యక్షులు కొండోజు రాఘవాచారి, ప్రధాన కార్యదర్శి వజ్రాల రమేష్, కోశాధికారి చంద్రమౌళి, కార్యవర్గ సభ్యుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## శత్రయ్య జన్మదిన వేడుకలు.. అన్నదానం.. చీరల పంపిణీ

### -వైస్ చైర్మన్ శిరీష నవీన్



**మిర్యాలగూడ మార్చి 15 (నినాదం ):** వాసవి క్లబ్ గ్రేటర్ ఐపిసి శత్రయ్య పద్మ 63వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆది వారం మిర్యాలగూడ పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో పలు సేవా కార్యక్రమాలునిర్వహించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ చేతుల మీదుగా చీరలపంపిణీ,అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ మహిళా కార్మికులకు ఉచితంగా చీరల పంపిణీ చేయడంతో పాటు, సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఈశ్వరమ్మ, గ్రేటర్ వాసవి క్లబ్ సెక్రటరీ చీదల్ల శ్రీనివాస్, దేవకి సరిత, పిసి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గోల్ తండలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు

**కోదాడ,మార్చి 15 (నినాదం):** అనంతగిరి మండలం కొత్త గోల్ తండ గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ భానోత్ వేణు ఆదివారం శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆమె తెలిపారు. మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తామన్నారు. కార్యదర్శి స్వాతి శ్రీ ,ఉప సర్పంచ్ బోడా నంద, వార్డ్ నెంబర్లు మాలోతు శారద కృష్ణ, బానోతు అనుష సుధాకర్, నాయకులు బానోతు సైదులు, బానోతు బికు, కోటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.